దిగివచ్చిన బ్రాండిక్స్ యాజమాన్యం

- చలిని లెక్క చేయకుండా రాత్రంతా కొనసాగిన ఆందోళన
- అదనపు పని గంటలు పెంచబోమని హామీ

ప్రజాశక్తి-అచ్యుతాపురం (విశాఖ)

బ్రాండిక్స్ మహిళా కార్మికులు నిరవధిక సమ్మెతో బ్రాండిక్స్ యాజమాన్యం దిగొచ్చింది. శుక్రవారం చర్చలు జరిపి పది రోజుల్లో డిమాండ్లను పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. సమస్యల సాధనకు పలు డిమాండ్లతో గురువారం బ్రాండిక్స్ ప్రధాన గేటు వద్ద ఏ, బి షిఫ్ట్‌కి చెందిన మహిళా కార్మికులు సమ్మె బాట చేపట్టారు. గురువారం రాత్రి అంతా చలిని లెక్కచేయకుండా బ్రాండిక్స్ ప్రధాన గేటు వద్ద ఐకమత్యంగా పోరాటాన్ని కొనసాగించారు. తమ డిమాండ్లు నెరవేరేంతవరకు వెనకకు తగ్గేది లేదని నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పలు శాఖలకు చెందిన అధికారులు బ్రాండిక్స్ ప్రతినిధులు చర్చలు జరపడానికి మహిళా కార్మికులను కలిశారు. ఎస్సీజెడ్ లేబర్ కమిషనర్ రమ్య, అనకాపల్లి ఆర్డీవో ఆయేషా, పరవాడ డి.ఎస్.పి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తాహశీల్దార్, కార్మిక శాఖ అధికారులు బ్రాండిక్స్ ప్రతినిధులు మహిళలతో, సిఐటియు ప్రతినిధులతో చర్చలు జరిపారు. ప్రధానమైన డిమాండ్‌గా అరగంట పని భారం పెంచబోమని హామీ ఇచ్చారు. ఆదివారం సెలవులు ఇస్తామని లైంగిక వేధింపులు, మానసిక వేధింపులు లేకుండా చూస్తామని తెలిపారు. టార్గెట్లు పేరుతో వేధింపులు చేయమని కార్మికుల అవసరాలకు సెలవులు ఇస్తామని, కార్మికులు జీతాల పెంపుదలకు యాజమాన్యంతో చర్చించి పది రోజులలో పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. మహిళల ఫిర్యాదు కొరకు ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. గోల్డ్ కాయిన్ ప్రోత్సహకాలు, కొనసాగేసించడానికి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. చర్చలలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, అధ్యక్షులు ఆర్ శంకరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, గనిశెట్టి సత్యనారాయణ, వివి.శ్రీనివాసరావు, కే సోమ నాయుడు, సిహెచ్ శివాజీ తదితరులు మహిళలకు మద్దతుగా చర్చల్లో చురుకైన పాత్ర పోషించారు.

మణిపూర్‌కు అగ్రస్థానం

- కబడ్డీలో రాజస్థాన్, యుపి ఘన విజయం
- 38వ జాతీయ క్రీడలు

డెహ్రాడూన్: 38వ జాతీయ క్రీడల్లో పతకాల పట్టికలో మణిపూర్ జట్టు అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది.

ఇక కబడ్డీ పోటీల్లో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ జట్టు ఘన విజయం సాధించాయి. తొలి మ్యాచ్‌లో గ్రూప్-ఎలో రాజస్థాన్ జట్టు 48-35పాయింట్ల తేడాతో ఉత్తరాఖండ్‌ను చిత్తుచేయగా.. గ్రూప్-బిలో ఉత్తరప్రదేశ్ జట్టు 62-29పాయింట్ల తేడాతో కర్ణాటకను చిత్తుచేసింది. గ్రూప్-ఎ మరో మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సర్వీసెస్ 41-36పాయింట్ల తేడాతో హర్యానాను, గ్రూప్-బిలో ఛత్తీస్‌గడ్ జట్టు 62-50పాయింట్లతో మహారాష్ట్రను ఓడించాయి.

పతకాల పట్టిక

రాష్ట్రం	స్వ	ర	కా	మొ
1. మణిపూర్	9	7	3	19
2. సర్వీసెస్	9	6	3	18
3. కర్ణాటక	9	4	4	17
4. మహారాష్ట్ర	7	16	9	32
5. మధ్యప్రదేశ్	5	3	3	11
6. తమిళనాడు	4	5	5	14
7. ఢిల్లీ	3	4	2	9
8. హర్యానా	3	3	2	8
9. ఒడిషా	3	0	6	9
10. అరుణాచల్‌ప్రదేశ్	2	2	2	6
23. తెలంగాణ	0	0	1	1

లేబర్ కోడ్స్ రద్దుకు 5న కార్మిక ప్రదర్శన

సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 5వ తేదీన భారీ నిరసన ప్రదర్శన చేపట్టాలని పిలుపునిచ్చాయని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ తెలిపారు. ఆ పిలుపులో భాగంగా 5వ తేదీన జిల్లాలో పెద్ద ఎత్తున కార్మికులు నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చాలని ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్పు చేసిందన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. సంఘం పెట్టుకొని హక్కు, సమ్మె చేసే హక్కు, యజమానులతో జీతభత్యాలు బేరం ఆడే హక్కు, వంటివి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసే మానిటైజేషన్ ఆఫ్ పైప్ లైన్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9 వేలకు తక్కువ లేకుండా చెల్లించాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాలన్నీ ఈ ప్రదర్శనకు పిలుపునిచ్చాయని తెలిపారు. విశాఖలో ఈ నెల 5వ తేదీ ఉదయం 9 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరగనున్న నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని పరిశ్రమల వద్ద, కార్మికుల పని ప్రదేశాలలోనూ నిరసనలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పబ్లిక్ సెక్టర్ కో-ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరావు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, మోటార్ ట్రాన్స్‌పోర్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు పాల్గొన్నారు.

ఆదుకున్న ఛండీమాల్

- శ్రీలంక 136/5

గాలే: ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో శ్రీలంక జట్టును సీనియర్ బ్యాటర్ ఛండీమాల్(63నాటౌట్) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. రెండోరోజు మూడు వికెట్లు కోల్పోయిన శ్రీలంక జట్టు.. మూడోరోజై శుక్రవారం మరో రెండు వికెట్లను మాత్రమే కోల్పోయింది. మూడోరోజు ఆట వెలుతురులేమి కారణంగా 20 ఓవర్లు మాత్రమే సాగింది. కమిందు మెండీస్(15), కెప్టెన్ ధనుంజయ(22) ఔట్ కాగా.. క్రీజ్‌లో చండీమాల్‌కి తోడు కుశాల్ మెండీస్(10) ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్లు స్టార్క్, మాథ్యూకు రెండేసి, లియాన్‌కు ఒక వికెట్ దక్కాయి. ఆ జట్టు ఇంకా 518పరుగులు వెనుకబడి ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు 6వికెట్ల నష్టానికి 654పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే.

రసపట్టులో ఆంధ్ర-రాజస్థాన్ రంజీ మ్యాచ్

విశాఖపట్నం: ఆంధ్ర-రాజస్థాన్ జట్ల మధ్య జరుగుతున్న రంజీమ్యాచ్ రసపట్టుగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో రాజస్థాన్ జట్టు 258పరుగులు చేయగా.. రెండోరోజైన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 220పరుగులకే కుప్పకూలింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో రాజస్థాన్‌ను ఆంధ్ర బౌలర్లు కట్టడి చేశారు. దీంతో రెండోరోజు ఆట ముగిసే సమయానికి రాజస్థాన్ జట్టు 7వికెట్ల నష్టానికి 95పరుగులు చేసింది. ఆ జట్టు ఇప్పటికే 133పరుగుల ఆధిక్యతలో నిలువగా.. మూడోరోజు ఆట రసపట్టుగా సాగనుంది. ఆంధ్ర జట్టులో శ్రీకర్ భరత్(52), వంశీకృష్ణ(32) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఇక రాజస్థాన్‌ను కట్టడి చేయడంలో ఆంధ్ర బౌలర్లు పృథ్విరాజ్(4/34), విజయ్(2/17) సఫలమయ్యారు.

పట్టు బిగిస్తున్న హైదరాబాద్

గ్రూప్-బి మరో రంజీమ్యాచ్‌లో విదర్భపై హైదరాబాద్ జట్టు పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 326పరుగులు చేసి విదర్భపై తొలి ఇన్నింగ్స్‌లో 136పరుగుల భారీ ఆధిక్యతను సంపాదించింది. శనివారం రెండోరోజు ఆట ముగిసే సమయానికి విదర్భ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 2వికెట్ల నష్టానికి 56పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 80పరుగులు వెనుకబడి ఉంది.

కోహ్లీ ఆరు పరుగులకే ఔట్..

ఢిల్లీ తరపున దేశవాళీలో పునరాగమనం చేసిన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నిరాశపరిచాడు. రంజీ మ్యాచ్‌లో రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులు చేసి పెవిలియన్‌కు వెనుతిరిగాడు. స్వంగ్వాన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో విరాట్ బ్యాటింగ్ చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్‌ను నిరాశపరిచాడు. ఢిల్లీ వెంటవెంటనే 4 వికెట్లు కోల్పోవడంతో చిక్కులో పడింది. ఆ దశలో కెప్టెన్ ఆయుశ్ బడోని(99), సుమిత్(78) రాణించడంతో ఢిల్లీ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 7వికెట్ల నష్టానికి 334పరుగులు చేసింది. అంతకుముందు రైల్వేస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 241పరుగులకే కుప్పకూలింది.

హాకీ టోర్నమెంట్ నిర్వహణకు కమిటీలు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఈ నెల 15 నుంచి 28వ తేదీ వరకూ ఆలిండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తూ కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లపై ఆయన అధికారులతో మాట్లాడారు. ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా అంశాల వారీగా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసామన్నారు.కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, డిఆర్ఒ, సిపిఒ, డిఎస్డిఒలు సభ్యులుగా ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ, వివిధ ఉప కమిటీల సహకారంతో టోర్నమెంట్ నిర్వహణను పర్యవేక్షిస్తుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా ఆర్‌డిఒ, ఎడిసి-కెఎంసి, జిల్లా ఉపాధి అధికారి, డిటిసి సభ్యులుగా లాజిస్టిక్ కమిటీ పని చేస్తుందన్నారు. డిటిసి నేతృత్వంలో ట్రాన్స్‌పోర్ట్, రిసెప్షన్ కమిటీ క్రీడాకారులకు స్వాగతం, రవాణా, బస సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. డిడి-గ్రౌండ్ వాటర్ నేతృత్వంలో రిజిస్ట్రేషన్ కమిటీ పాల్గొనేందుకు వచ్చిన టీముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించి వారికి అవసరమైన ఏర్పాట్ల కోసం మిగిలిన సబ్ కమిటీలకు సూచించాలన్నారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్-డిఎం నేతృత్వంలో ఫుడ్ కమిటీ క్రీడాకారులకు ఆహార ఏర్పాట్లను, కాకినాడ ఆర్‌డిఒ నేతృత్వంలోని అకామిడేషన్ కమిటీ క్రీడాకారులకు బస ఏర్పాట్లను, ఎపిసి-సమగ్రశిక్ష నేతత్వంలో టెక్నికల్ కమిటీ పోటీల నిర్వహణకు సంబంధించిన సాంకేతిక అంశాలను, డిఎంహెచ్ఒ నేతృత్వంలోని మెడికల్ కమిటీ కీడాకారులకు ప్రథమ చికిత్స, అంబులెన్స్ సేవలను నిర్వహించాలని ఆదేశించారు. టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు సంసిద్ధత తెలిపిన స్పాన్సర్ సంస్థల అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన, డిఎస్‌డిఒ బి.శ్రీనివాస కుమార్, జెడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణరావు, ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఆర్ అండ్ బి ఎస్ఇ జె.కాంతు, డిఎంహెచ్ఒ నరసింహనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్వార్టర్స్‌లో ఓడిన శ్రీకాంత్

థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ

బ్యాంకాక్: థాయ్‌లాండ్ మాస్టర్స్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో కిదాంబి శ్రీకాంత్, సుబ్రహ్మణియన్ పోరాటం క్వార్టర్‌ఫైనల్లో ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో కిదాంబి శ్రీకాంత్ 17-21, 16-21తో 6వ సీడ్ ఝెంగ్ వాంగ్(చైనా) చేతిలో, ప్రపంచ జూనియర్ నంబర్ వన్ ఆటగాడు సుబ్రహ్మణియన్ 21-19, 18-21, 13-21తో చైనాకే చెందిన ఛెంగ్-ఝూ చేతిలో పోరాడి ఓడాడు. ఇక పురుషుల డబుల్స్‌లో ప్రతీక్-కృష్ణమూర్తి జంట 19-21, 18-21తో 2వ సీడ్ మలేషియా జోడీ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో సంతోషి రామ్‌రాజ్ 21-19, 14-21, 9-21తో ఇండోనేషియాకు చెందిన నితిక్‌రాజ్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది.

విశాఖలో దారుణం.. తల్లిని హతమార్చిన తనయుడు

ప్రజాశక్తి -ములగాడ (విశాఖ)

అదేపనిగా ల్యాప్‌ట్యాప్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నాడని మందలించిన తల్లిని కత్తితో కొడుకు దారుణంగా చంపిన ఘటన గురువారం రాత్రి విశాఖ జిల్లా మల్కాపురం కోస్టుగార్డ్‌లో చోటుచేసుకుంది. దీనిపై మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలివి. మల్కాపురం ఇండియన్ కోస్ట్‌గార్డుల్లో బల్విందర్‌సింగ్ భార్య అల్కాసింగ్ (47), ఇద్దరు కొడుకులు అనిమల్‌సింగ్, ఆయుష్మాన్‌సింగ్‌తో నివాసం ఉంటున్నారు, హైదరాబాదులోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న అనీమల్‌సింగ్ ఇటీవల ఇంటికి వచ్చాడు. రోజుకు ఆరేడు గంటల పాటు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్న కొడుకును మందలించిన తల్లి అనుష్క అల్కాసింగ్, అతని నుంచి ల్యాప్‌టాప్‌ను లాక్కొంది. దీంతో ఆగ్రహించిన కొడుకు తల్లిని కత్తితో మెడ, ఒంటిపై పొడిచి హతమార్చాడు, తల్లి ఆల్కాసింగ్ పెద్ద కేకలు వేయటంతో ఇరుగుపొరుగు చూసి కోస్ట్ గార్డ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కోస్ట్‌గార్డ్ అధికారుల నుంచి సమాచారం అందుకున్న మల్కాపురం పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని దాడికి గురైన అనుష్కను ముందుగా ఐఎన్ఎస్ కళ్యాణి ఆసపత్రికి, అక్కడి నుంచి విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. మల్కాపురం సిఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర Bank of Maharashtra ONE FAMILY ONE BANK
జోనల్ కార్యాలయం, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్‌ఫినిటీ ప్లాజా
డోర్ నం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట
విజయవాడ, ఎపి 520007 ఫోన్: 0866-2431225

AV16/SARFAESI/2024-25 తేది : 28.01.2025

(రూల్ 8(1))
స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క అధీకృత అధికారి సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటర్స్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటర్స్ట్ రూల్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ తేది **19.11.2024**న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు మరియు హామీదారులు. **1) మెసర్స్ సాయి కిరణ్ క్రాఫ్ట్ స్టోర్స్,** దీని ప్రొప్రైటర్,శ్రీ.ఆలపాటి వెంకటేశ్వర్లు (రుణగ్రహీత), తండ్రి. రత్నం ద్వారా ప్రాతినిధ్యం, షాప్ నం.169, కృష్ణవేణి కాంప్లెక్స్, పంజా సెంటర్, విజయవాడ-520001 మరియు **ఇక్కడ కూడా :** హౌ.నం.2-24-54ఎమ్, ఈద్గా మహల్ రోడ్డు, చిట్టినగర్, విజయవాడ-520001. **2. శ్రీ.పూరం శ్రీనివాసరావు (హామీదారులు)** ఫ్లాట్ నం.1, పద్మనాయి రెసిడెన్సీ, 4-78 దాల్ మిల్ వీధి ప్రక్కన, గంగానమ్మ గుడి వీధి వద్ద, గొల్లపుడి, విజయవాడ-521225, తిరిగి చెల్లించవలసిన మొత్తం **రూ.20,33,258.33/-** (ఇరవై లక్షల ముప్పై మూడు వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) వర్తించని వడ్డీ రూ.**66,447.17/-** (అరవై ఆరు వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) 18.11.2024 నాటికి మరియు దానిపై 14.85 శాతం వడ్డీ (2 శాతం జరిమానా వడ్డీతో సహా) దబ్బూ.ఇ.ఎఫ్.24.10.2024 ఫైల్ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే.

నోటీసును రిజిస్టర్ పోస్ట్/స్పీడ్ పోస్ట్ ద్వారా పంపపలెను. రుణగ్రహీతలు/హామీదారులకు సంబంధించిన మొత్తం బకాయి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంటర్స్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతని అధికారాలను అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని **28.01.2025**న దిగువసంతకందారు స్వాధీనపరుచుకోవడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపదలచిన వారు పైన వివరించిన మొత్తం కొరకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు వడ్డీతో సహా చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీతలను ఆహ్వానించడమేమనగా సదరు సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం వారి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను ఉన్న సమయములో రీడీమ్ చేసుకోగలరు. బ్యాంకుకు తనఖా పెట్టిన, బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

తనఖా ఆస్తుల వివరణ:

టైటిల్ యజమాని పేరు : శ్రీ.ఆలపాటి వెంకటేశ్వర్లు, తండ్రి. రత్నం

తనఖా ఆస్తి వివరణ : కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, గొల్లపుడి గ్రామం మరియు పంచాయతీ, డో.నం.3-13 వద్ద, ఫ్లాట్ నం.112, ఆర్.ఎస్.నం.186/1బి మరియు 556,91/3బి, శ్రీ.ఆలపాటి వెంకటేశ్వర్లు, తండ్రి. రత్నం పేరుతో ఉన్న సైట్ పరిధి 106.00 చ.గ.లు. లేదా 88.62 చ.మీ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : తూర్పు : ఫ్లాట్ నం.125, దక్షిణం : ఫ్లాట్ నం.113, పడమర : 40.0 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నం.111.

తేది : 28.01.2025 చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ విజయవాడ జోన్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

SWARNA SECURITIES LIMITED
CIN: L52520AP1990PLC011031 Regd. Off : 27-1-102, II Floor, Swarnalok Complex, Governorpet, Eluru Road, Vijayawada – 520 002, AP. Phone: +91-0866-2575928,
E-Mail: swarnasecurities@rediffmail.com Website: https://www.swarnasecurities.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు
స్టాండ్‌అలోన్ ఆడిటుచేయని ఆర్థిక ఫలితాల నివేదిక (మొత్తం రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	35.98	35.74	30.02	127.33
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	29.44	26.95	23.64	87.51
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల, అనిధారణ ఐటంల తరువాత)	29.44	26.95	23.64	87.51
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల, అనిధారణ ఐటంల తరువాత)	26.59	21.95	19.64	71.51
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	26.59	21.95	19.64	71.51
6	ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00	300.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)				29.96
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)				
	1. బేసిక్:	0.89	0.73	0.65	2.38
	2. డైల్యూటెడ్:	0.89	0.73	0.65	2.38

గమనికలు: సెబీ (లిస్టింగ్ అండ్‌అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు లిస్టెడ్ ఎంటిటి (www.swarnasecurities.com) నందు అందుబాటులో ఉన్నాయి.

For Swarna Securities Limited,
Sd/-
M. Murali Krishna
Chairman & Managing Director
DIN: 01889812
Place : Vijayawada
Date : 31-01-2025

kotak Kotak Mahindra Bank — కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
1వ అంతస్తు, యూనిట్ నం.103, పి.పి. ట్రేడ్ సెంటర్, ప్లాట్ నం.1, నేతాజీ సుభాషిని ప్లేస్, పిరాంపుర, న్యూఢిల్లీ-110034.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సార్ఫాసీ యాక్ట్") యొక్క నియమాల క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు రుణగ్రహీత & హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్/ కెఎంబిఎల్)కు తాకట్టు/ చార్జ్‌చేయబడినది, **శ్రీ లక్ష్మి నరసింహా స్పిన్నింగ్ మిల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు** మరియు హామీదారుల నుండి **27.09.2024** నాటికి బకాయి మొత్తాలు **రూ. 4,19,31,435.64 పై.లు** (రూపాయలు నాలుగు కోట్ల పందొమ్మిది లక్షల ముప్పై ఒక వేల నాలుగు వందల ముప్పై ఐదు మరియు అరవై నాలుగు పైసల మాత్రమే)లను ఇన్సిడెంటల్ ఖర్చులు, చార్జీలు& వ్యయాలన్నింటితోపాటు 28.09.2024 నుండి రియలైజేషన్ వరకు కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు మొత్తాలను రికవరీచేయుట కొరకు **10.03.2025** న ఇ-వేలం నిర్వహణ ద్వారా **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

రిజర్వు ధర, ధరావత్తు డిపాజిట్, ఆస్తి వివరాలు & వేలం తేది వివరాలు దిగువ పేర్కొనబడినవి:

క్రసం	ఆస్తి వివరాలు	రిజర్వుధర	ధరావత్తు	రుణభారాలు
1	**1.** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు టౌన్, ఆర్. అగ్రహారం ఏరియాలో ప్రస్తుతం మహాలక్ష్మిపురం, ఏలూరు ఎటుకు రోడ్, సర్వే నం.62/1 & 62/6, మున్సిపల్ డోర్ నం. 25-18-91, బ్లాక్ నం.9, అసెస్మెంట్ నం. 1021105820, హెచ్.ఎస్.సి.నం.11131001042914, ఆస్తి ఏదైతే ఏసిసి షీట్ ఇల్లు, ప్రస్తుత& తదుపరి రెండింటి నేలకు అటాచ్‌చేయబడిన ఏవేని వస్తువులుకు పర్మినెంట్లీ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని ఫిక్షర్స్ & ఫర్నీచర్& ప్లాంట్ & మిషనరీ మరియు దానికి అదనంగా అన్ని మరియు సదరు తాకట్టు త